# కాంగ్రెస్ కోటలో మల్లన్న రగడ

**సీఎం రేవంత్‌పైనే విమర్శ**
**చర్చకు సిద్ధమేనా అంటూ సవాల్**
**నన్ను సస్పెండ్ చేసి రేవంత్ తప్పు చేశారన్న మల్లన్న**
**మల్లన్నపై నేతల మండిపాటు**



**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్లన్న వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లన్నకు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పొల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి స్పందించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని చెప్పారు. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని అన్నారు. తనను ఎవరూ తిట్టిన తాను పట్టించుకోనని చెప్పారు. తీన్మార్ మల్లన్న సమావేశంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరం. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం అడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. తమ నాయకులు తనను విమర్శిస్తే ఖండిస్తాలేరన్నారు. అలాగని సమర్ధించడం లేదని చెప్పారు. ఎందుకో వారినే అడిగి తెలుసుకోవాలని జానారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని అన్నారు. ఇవాళ (బుధవారం)గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ తనను ఏమి అడగలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని హనుమంతురావు అన్నారు.

**సీఎం రేవంత్‌తో చర్చకు సై.. మల్లన్న ఛాలెంజ్**

పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై మల్లన్న బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ .. ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటు న్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని. రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు. "నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్‌కు.. నా న్యూస్ ఆఫీస్ గాంధీ భవన్‌గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్‌కు నచ్చకున్నా.. 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్‌లో స్వేచ్ఛ లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా.. కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పోరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పొరేషన్ పదవులు పంచుకున్నారు" అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. అలాగే సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మల్లన్న ప్రెస్‌మీట్‌కు బీసీ జేఏసీ నేతలు మద్దతు తెలిపారు.




# నవభూమి తెలంగాణ అనుబంధం

06 మార్చి ,2025 గురువారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# శిరీష మృతి కేసులో విస్తుపోయే విషయాలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** సింగం శిరీష హత్య కేసులో ట్విస్ట్ నెలకొంది. ఆమె భర్త తన అక్క కోసమే భార్యను హత్య చేశాడు. అక్క మాట వినకుండా ఆమెకు ఎదురు తిరుగు తోందని హత్య చేశాడు. శిరీషకు మత్తుమందు ఇచ్చి.. స్పృహ కోల్పోయిన తర్వాత ఊపిరాడకుండా చేసి భార్యను హత్య చేశాడు. అనంతరం శిరీష గుండెపోటుతో చనిపోయిందని మేనమామకు తెలిపాడు. దీంతో మృతదేహాన్ని అక్కడే ఉంచాలని మేనమామ చెప్పినా వినకుండా అతను వచ్చేలోగా వినయ్ డెడ్ బాడీని తరలిం చాడు. సీసీ కెమెరాల ద్వారా అంబులెన్స్‌ను ట్రేస్ చేసి మేనమామ పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని దోమలపెంట వద్ద పట్టుకున్నారు. మృతదే హాన్ని పోస్టుమార్టం నిర్వహించగా హత్య చేసినట్లు నిర్ధార ణ అయింది. దీంతో పోలీసులు వినయ్‌తోపాటు అతని అక్కను అరెస్టు చేశారు. రాజధాని హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ పరిధిలో జరిగిన వివాహిత సింగం శిరీష మృతి కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. శిరీషను ఆమె భర్త వినయ్‌కుమార్, ఆడపడచు కలిసి దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. శిరీష కన్నా ముందు ఇద్దరు మహిళలను పెళ్లి చేసుకున్న వినయ్ కుమార్.. మొదటి భార్యను ఇలాగే హత్య చేయగా, రెండో భార్య అతని వేధింపులు భరించలేక ఇల్లు వదిలి పారిపోయినట్లు పోలీసుల విచారణలో తేలింది. పోలీసు వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం.. శిరీషను కూడా వారు కొంతకాలంగా మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారు. తల్లిదండ్రులు, బంధువుల అండదండులు లేని శిరీష వారి వేధింపులను చాలాకాలం మౌనంగా భరించింది. కానీ ఇటీవల వేధింపులు మరీ ఎక్కువ కావడంతో భర్తతో తరచుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే శనివారం అర్ధరాత్రి శిరీషకు ఆమె ఆడపడుచు సరితకు మధ్య గొడవ తలెత్తింది. ఇద్దరూ ఒకరిపై మరొకరు తీవ్రస్థాయిలో పరుష పదజాలాలతో దుర్భాషలాడుకున్నారు. క్షణికావేశానికి గురైన ఆడపడుచు శిరీషను కొట్టింది. దీంతో శిరీష ఆమెపై ఎదురు తిరగడంతో భర్త వినయ్‌కుమార్ కూడా తన సోదరి సరితకు తోడుగా దాడికి దిగాడు. ఎలాగైనా శిరీష అడ్డు తొలగించుకోవాలని వినయ్, సరిత పథకం వేశారు. అతడు మెడికల్ రిప్రజెంటేటివ్ కావడంతో.. శిరీషకు బలవంతంగా మత్తు ఇంజక్షన్ ఇచ్చాడు. ఆమె మత్తులోకి జారుకున్న తర్వాత గొంతు నులిమి, దిండుతో అదిమిపట్టి ఊపిరాడకుండా చేసి దారుణంగా హత్య చేశారు. ఆదివారం ఉదయం ఏమీ తెలియనట్లు.. అన్న, చెల్లెలు ఇద్దరూ కలిసి శిరీషకు ఛాతీలో నొప్పి వచ్చిందని నాటకం ఆడుతూ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఆమెను పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. శిరీష మృతదేహాన్ని వెంటనే దహనం చేసేందుకు.. వినయ్, సరిత కలిసి అంబులెన్స్‌లో వారి స్వగ్రామానికి బయల్దేరు. కానీ, శిరీష మేనమామ మధుకర్ ఫిర్యాదుతో వారి పథకం పారలేదు. పోలీసులు వినయ్‌తో పాటు, అతని సోదరి సరితను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. శిరీషకు తల్లిదండ్రులు లేరని తెలుసుకున్న వినయ్‌కుమార్ ఒక పథకం ప్రకారమే ఆమెను ప్రేమిస్తున్నట్లు నటించి పెళ్లి చేసుకున్నాడు. అతని నేర చరిత్ర గురించి తెలియని శిరీష .. ప్రేమ మైకంలో పడి, తనను పెంచుకున్న తల్లిదండ్రులను కాదనుకొని మరీ వినయ్ కోసం ఇంటి నుంచి బయటకు వచ్చేసింది. కానీ.. పెళ్లయిన కొద్ది రోజుల నుంచే శిరీషను వినయ్ కుమార్, ఆడపడచు సరిత, ఇతర కుటుంబసభ్యులు వేధించడం ప్రారంభిం చారని.. చివరకు భర్త, అడపడచు కలిసి శిరీషను దారు ణంగా హత్య చేశారని పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం

# కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం బీజేపీ కైవసం..

**కరీంనగర్-నవభూమిబ్యూరో:** కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై ఎన్నికల అధికారులు మరికాసేపట్లో ప్రకటన చేయనున్నారు.

కాగా, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్‌తో నేడు విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మ్మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. మంగళవారం రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేంద ర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది.

అయితే నేడు సాగిన ఓట్ల లెక్కింపులో అదృష్టం బీజేపీ అభ్యర్థిని వరించింది. దీంతో మ్మొదట్నుంచీ గెలుపుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలపై ఒక్కసారిగా పిడుగుపడినట్లు అయ్యింది. కాగా, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం వద్ద బీజేపీ శ్రేణులు

# వీధి నాటకాలు చరిత్రను గుర్తుచేస్తాయి

## ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**పరిగి, మార్చి 5 (నవభూమి)-** వీధి నాటకాలు చరిత్రను గుర్తుచేస్తాయని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా, దోమ మండలం బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో భక్త సిరియాల వీధీ నాటకం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొని నాటకంలో పాత్రధారులు,కళాకారులను సన్మానించారు.అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో దోమ మండల్ యూత్ జనరల్ సెక్రెటరీ సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, బిమ్లా,రవి నాయక్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్టర్ మిషన్‌ను ప్రారంభించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 5( నవభూమి):** రాయపర్తి మండలం విద్యానగర్ తండా గ్రామంలో తాజా మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్ కు సంబదించిన నూతన హార్వెస్టర్ మిషన్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చందు రామ్, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, నేతవత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పుస్తె మట్టెలు అందజేత

**చేగుంట మార్చి 6 నవభూమి-** చేగుంట మండల కేంద్రానికి చెందిన చాకలి యాదగిరి మనెమ్మ ల కూతురు వివాహానికిలిలిలి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ పూస్తే మెట్ట లు అందించడం జరిగిందిలిలిలి. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేగుంట మండలంలో ఎంతోమందికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆపదలో ఉన్న వారికి ఆపన్నాస్తంగా అందిస్తూ నారు తెలిపారు ఈ కార్యక్రమంలో సంద్రుగు రాజు, సాయికుమార్ ,శ్రీమాన్, తదితరులు పాల్గొన్నారు



# గణితప్రధానోపాధ్యాయుని పదవీ విరమణ

**చిన్నాంబావి మార్చ్ 05 నవభూమి ప్రతినిధి-** చిన్నబావి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలగొండ లో గణిత ఉపాధ్యాయునిగా పనిచేసిన భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఇటీవల ప్రధానోపాధ్యాయుడు క్యాడర్ లో పదవీ విరమణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు జి విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయ బృందం, గ్రామ రైతు కమిటీ, ముఖ్య అతిథులు, పాఠశాల తాజా, మాజీ చైర్మన్లు మరియు గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్నంబావి మరియు వీపనగండ్ల మండలాల విద్యాధికారులు హాజరై ప్రసంగించారు. ప్రజా చైతన్యం మరియు ప్రపంచ మేధాశక్తి గణిత బోధన ద్వారానే సాధ్యమవుతుందని పలికారు. ఉపాధ్యాయుని నిర్విరామ కృషికి వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. అందరిలో సౌమ్యుడిగా, ఉత్తముడిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి నరసింహారెడ్డి అని ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ పాఠశాలకు మీరు చేసిన సేవలు మరువలేనివని, విద్యార్థుల పట్ల మీరు చూపిన ప్రేమ వెల కట్టలేనిదని కొనియాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు భావోద్వేగానికి లోనయ్యారు. తన పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని సన్మానించిన ప్రతి ఒక్కరికీ నరసింహా



రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు జి విష్ణువర్ధన్ తో పాటు ఉపాధ్యాయ బృందం కరుణాకర్ రెడ్డి, జ్యోతి, శ్రీదేవి, సుజాత, రాము, వెంకటయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు, ఉపాధ్యాయ బృందం లలితాదేవి, కవిత, శ్రీలత, భార్గవి, వివిధ పాఠశాలల ఉపాద్యాయులు, ఉపాద్యాయ సంఘాల సభ్యులు, అలాగే వెలగొండ గ్రామ రైతు కమిటీ సభ్యులు ఆంజనేయులు, నాగరాజు, వెంకట కృష్ణారెడ్డి, ఏబిసి చైర్మన్ ఇంద్రమ్మ, మాజీ చైర్మన్లు శివయ్య, నాగరాజు, కోఆప్షన్ మెంబర్లు సుధాకర్, మహేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ మరియు గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

## ■ డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల

**రామగిరి మార్చి 05 నవభూమి:** నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జి.యం. కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఏరియాలోని వివిధ గనులు విభాగాధిపతులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు దిశానిర్దేశం చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి (మట్టి వెలికితీత), బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించే దిశగా ఎప్పటికప్పుడు కార్యాచరణ సిద్ధం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న పరిస్థితుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రత తో కూడిన ఉత్పత్తి, రవాణా సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని,



ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్వోటుజియం జి.రఘుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, విభాగాధిపతులు రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, జనార్ధన రెడ్డి, ఐలయ్య, ఉదయ్ హరిజన్, షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# భూసేకరణ ఉపసంహరించుకునే వరకు మా పోరాటం ఆగదు

## ■ మేడిపల్లి బాధిత రైతులు

**రామగిరి మార్చి 05 నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం మేడిపల్లి భూముల సేకరణ ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదని మేడిపల్లి బాధిత రైతులు తేల్చి చెప్పారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ జారీ చేసిన నోటీసులో 60 రోజుల లోపు గ్రామ రైతులు తమ అభ్యంతరాలను తెలుపగలరని పేర్కొన్నారు. కానీ మేడిపల్లి రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేమని ఈ యొక్క ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు మేము భూములు ఇవ్వబోమని వెంటనే ఈ చర్యను ఉపసంహరించుకోవాలని పలుమార్లు జిల్లా కలెక్టర్ కి మరియు మంథని ఆర్ డి ఓ కి మరియు రామగిరి ఎమ్మార్వో కి పలుమార్లు వినతి పత్రం ఇచ్చిన వారి నుండి ఇప్పటివరకు ఎలాంటి జవాబు రావడం లేదని. ఇకనైనా అధికారుల నుండి జవాబు రాకపోతే ఈ రెండు రోజుల్లో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేపడతామని రైతులు హెచ్చరించారు. మరి ఒకసారి ముందస్తు కార్యాచరణలో భాగంగా రామగిరి తహసీల్దార్ ఆఫీస్ లో మేడిపల్లి రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగిరి మండల



అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, రత్నాపూర్ మాజీ ఎంపీటీసీ ధర్ముల సంపత్, రత్నాపూర్ మాజీ వార్డు సభ్యులు చామంతి-కృష్ణ, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

# భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం

**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 5 :** మండల కేంద్రం ఎర్రుపాలెంలో కాంగ్రెస్ ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రి మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ22 కోట్ల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందనిఅన్నారు. దీంతో మండలంలోఅత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని చిన్నపిల్లల వ్యాధులకు వైద్యులు, ఎముకల సమస్యలు ,మహిళల ఆరోగ్య సమస్యలకు నిపుణులైన వైద్యు సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మండల ప్రజల దశాబ్దాల సమస్యకు



శాశ్వత పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,ఖమ్మం, విజయవాడకు వెళ్లా ల్సిన అవసరం లేకుండ, ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలతోనే ఆరోగ్యం

### క్రికెట్ కిట్ ,షటిల్ బ్యాట్లను పంపిణీ చేసిన- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 5 (నవభూమి):** రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో స్థానిక ముస్లిం యువత వినతి మేరకు, స్థానిక మస్జీద్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో స్పోర్ట్స్ కిట్ లను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపతి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చందు రామ్ పార్టీ ముఖ్య నాయకులు దేశబోయిన ఉపేందర్, గబ్బేట యాకయ్య, శాస్త్రీబోయిన యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**చేగుంట మార్చ్ 6 నవభూమి-** చేగుంట మండలం కర్నాల్ పల్లి ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. బుధవారం రోజున విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టబోయిన సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో డీఈవో గా శ్రీరామ్, ఎంఈఓ ఈగా శ్వేత, హెచ్ఎం గా ప్రణీత్, ఆటల ఉపాధ్యాయులుగా గా నందు ఉపాధ్యాయులుగా మేఘన, హారిక పూజ వ్యవహరించారు. టీచర్లు గా మారిన వీరందరూ పాఠాలను చక్కగా చెప్పడం జరిగింది. ఆ తదుపరి కార్యక్రమంలో వారి అనుభవాలను వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కలుగుతుందని, క్రమశిక్షణ అలవడుతుందని, బాధ్యతలు తెలుసుకుంటారని, దీనివల్ల ఎంతో నేర్చుకుంటారని తెలియజేస్తూ పిల్లలు ఈరోజు బాగా చెప్పారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ ఉపాధ్యాయులు టి. బాలచందర్ , జే సంపత్ కుమార్ వి. కవిత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ వి. గౌతమి,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

**రామగిరి మార్చి 05 నవభూమి:** కమాన్ పూర్ ( గుండారం) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు మరియు హిందీ, పరీక్షలు జరగగా మొత్తం 73 మందికి గాను 72 మంది విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలకు గాను చీఫ్ సూపరిడెంట్ గా కాశీ మల్ల సుధాకర్ డిపార్ట్మెంటల్ అధికారిగా నరహరి వ్యవహరించారు. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.



### డ్వాక్రా గ్రూపు మహిళలారా ! ఇంత అద్వాన్నమైన బతుకు బతుకుతున్న

# మీకు తెలివి రాదా ? పౌరుషం లేదా ?

- **బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా సీనియర్ నాయకురాలు శ్రీమతి కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి**

**జన్నారం, నవభూమి :-** బీసీ కులాల వారికి విద్య ఉద్యోగాల్లో సరైన రిజర్వేషన్లు లేక ఉన్నత విద్య అందక ! ఉద్యోగాలు లభించక మీ పిల్లలు బిడ్డలు కొడుకులు ఉద్యోగాలు దొరకక ఊరిలో హోవారాగా తిరుగుతున్నారు జులాయిలుగా తయారౌతున్నారు. కూలి నాలి చేసుకొని బ్రతకడానికి ఈ చదివిన చదువుతో అటు కూలి పనులకు దూరమై ఇటు సరైన చదువు అందక ఇన్సల్ట్ గా జీవితాలను గడుపుతున్నారు. ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు అదే ఎస్సీ ఎస్టీలకు జనాభాకు తగినట్లుగా రిజర్వేషన్లు ఉన్నట్టుగా మన బీసీలకు కూడా 50 శాతం రిజర్వేషన్లు విద్యలో గాని ఉద్యోగాల్లో గాని ఉన్నట్లయితే మన బిడ్డలు కొడుకులు కూతుర్లు ఉద్యోగాలు చేస్తూ మన కళ్ళ ముందు చక్కని జీవితం గడిపేవారు. కాబట్టి డ్వాక్రా గ్రూపులలో పనిచేస్తున్న మహిళలారా ఇది మంచి అవకాశం ప్రతి గ్రూపులో 10 మంది మహిళలు ఉంటున్నారు ఆ మహిళల్లో చైతన్యం తీసుకు వచ్చి 50 శాతం బిసి రిజర్వేషన్ల కొరకు మనము ముందుకు కదలి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది. అని లీలావతి బుధవారం అన్నారు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమము ఘనంగా కొనసాగుతున్నది. రేపు మార్చి 8వ తేదీన ప్రపంచ



మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఈ మహిళా దినోత్సవం నాడు లక్షలాది మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు సమావేశాల్లో పాల్గొనబోతున్నారు. ఈ సమావేశాల్లో మీరు ప్రభుత్వాన్ని ప్రశ్నించవలసిన అవసరం ఉన్నది. విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లకై ప్రస్తావించవలసిన అవసరం ఉన్నది. పోరాడవలసిన అవసరం కూడా ఉన్నది. ఈ మహిళ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మన పిల్లల భవిష్యత్తు కోరి మన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి అవకాశంగా ఉపయోగించుకోవాలని బీసీ రిజర్వేషన్లపై పోరాటం చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా డ్వాక్రా గ్రూపు మహిళ మూర్తులందరికీ మనవి చేస్తున్నాము. అని లీలావతి కోరినారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి అలేఖ్య న్యాయవాది, శ్రీమతి తరిగొప్పుల లక్ష్మీ మహేందర్, శ్రీమతి మూల రేణుక భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సమాజంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి

# పదవీ విరమణ తప్పనిసరి ఉంటుంది

- **మండల విద్యాధికారి మల్లేశం**



**మోమిన్ పేట మార్చి 5 (నవభూమి ప్రతినిధి)-** నేటి సమాజంలో పనిచేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి ఉంటుందని మోమినిపేట మండల విద్యాధికారి మల్లేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ ఎల్ రమేష్ రెడ్డి వృత్తివిద్య ఉపాధ్యాయులు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఒకవైపు ఉపాధ్యాయ వృత్తి విధులు నిర్వహిస్తూనే మరొకవైపు విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవసరమైన వైద్య చికిత్సలు చేస్తూ సమాజంలో అందరి మన్నలను పొందిన వారు రమేష్



రెడ్డి అని కొనియాడారు సమాజంలోని నిరుపేదలకు ఉచిత వైద్యం అందించి పేద ప్రజలు ముందు ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి మహోన్నత వ్యక్తి రమేష్ రెడ్డి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బలవంత రెడ్డి మేడ్చల్ ప్రధాన కార్యదర్శి రఘునందన్ రావు. ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్ శ్రీలత మాజీ సర్పంచ్ అంగేరి శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ పొందుతున్న కుటుంబ సభ్యులు శ్రీకర్ రెడ్డి దంపతులు ఉపాధ్యాయ బృందం జిన్నారం మల్లేశం సమ్మయ్య చంద్రశేఖర్ రాములు ఆయా గ్రామాలకు చెందిన పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డిఎల్‌పిఓ కె సతీష్ కుమార్





**రామగిరి మార్చి 05 నవభూమి:** రామగిరి మండలంలోని గ్రామ పంచాయతీ రత్నాపూర్ యందు ఆకస్మికంగా పర్యటించిన డి ఎల్ పి ఓ కె సతీష్ కుమార్. జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శి కి తగు సూచనలు జారీ చేశారు. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని ఎస్ డబ్ల్యు ఎం షెడ్ లో సెగ్రిగేషన్ ప్రక్రియ జరిగి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని, ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కమును గ్రామ పంచాయతీ ఖాతా యందు జమ చేయవలెనని, ఇంటి పన్ను వసూలు 3 నెల వరకు 100 శాతం పూర్తి చేయాలనీ, పంచాయతీ కార్యదర్శి మొదటి ప్రాధాన్యత గా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులను ఇంటికి వెళ్లి సంప్రదించి రెగ్యులర్ చేసుకునేటట్లు అవగాహన కలిపించేటాట్లు చేయాలనీ ఆదేశించారు. గ్రామ పంచాయతీలో నిరంతర పరిశుద్ధ కార్యక్రమాల నిర్వహణ, గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు అయిన ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేయించడం తదితర పనులను నిరంతరం జరగాలని ఆదేశించారు. ఇట్టి ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన చో తగు చర్యలు గైకొనబడునని తెలిపారు

# పల్లె ప్రకృతి వనాలంటే లెక్కలేదా? ఆదరణకు నోచుకోలేని పల్లె ప్రకృతి వనాలు




**పరిగి, మార్చి 5 (నవభూమి)** ఆదరణ కోల్పోతున్న పల్లె ప్రకృతి వనాలు, పల్లె ప్రకృతి వనాలు వాడకలో లేకపోవడం తో మొక్కలు పూర్తిగా ఎండిపోతున్నాయి. మొక్కలకు నీరు అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. అప్పటి తెలంగాణ ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చెట్లు వాటికి నీటిని అందించకపోవడంతో పూర్తిగా ఎండిపోతున్నాయి. కోట్ల రూపాయలు వెచ్చించి మంచి ఉద్దేశంతో వాడుకలోకి తీసుకురావాలని చూస్తే కొందరు అధికారుల నిర్లక్ష్యం వలనఆదరణ నోచుకోలేకపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. వికారాబాద్ జిల్లా,దోమ మండల పరిధిలోని పాలేపల్లి గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న పల్లె ప్రకృతి వనానికి నీరు అందించక పోవడంతో మొక్కలు పూర్తిగా ఎండిపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కావున అధికారులు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని స్థానికుల కోరుతున్నారు

# ప్రతి వ్యక్తి దైవచింతన అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మోమినిపేట మార్చి 5.(నవభూమి ప్రతినిధి)-** సమాజంలో ప్రతి వ్యక్తి తన నిత్య జీవితంలో ఆధ్యాత్మిక చింతన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం మోమినిపేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో శ్రీ భ్రమరాంబ సైత మల్లికార్జున స్వామి ఉత్సవాలలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన భక్తులనుదేశించి మాట్లాడుతూ గ్రామంలో గల దేవాలయాల్లో ప్రతి ఏడాదికి ఒకసారి గ్రామ దేవతల ఉత్సవాలను నిర్వహించుకోవడం వలన గ్రామాలు శస్యశ్యామలంగా ఉంటాయని భక్తులు ప్రగాఢమైన విశ్వాసాన్ని కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ పటేల్ చంద్రశేఖర్ అన్నదాత మఠం శివకుమార స్వామి.శ్రీనివాస్ గౌడ్ వెంకటేశం శంకరయ్య జంగయ్య సత్యనారాయణ గౌడ్ శ్రీశైలం మరియమ్మ కృష్ణ మల్లయ్య నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే ఆదినారాయణ విస్తృత పర్యటన

**దమ్మపేట మార్చి 5 నవభూమి:** దమ్మపేట మండలం లో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం ముందుగా గండుగులపల్లి ఏకలవ్యపాఠశాల పార్కలగండి ఆశ్రమపాఠశాలను సందర్శించి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు త్వరలో పదవ తరగతి చివరిపరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు మనోధైర్యం కల్పించి ప్రత్యేక సలహాలు సూచనలు చేశారు.

# మహిళలు రాజకీయ సామాజిక సాధనలో ముందు ఉండాలి

**రామగిరి మార్చి 05 నవభూమి:** మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక సాధనలో ముందు ఉండాలి అని శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు జి జ్యోతి అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి. వనజ రాణి అన్నారు. ఈ మేరకు రొంపి కుంట గ్రామంలో అంగన్వాడి టీచర్ గుమ్మడి శారద ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముందస్తు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యోతి మరియు వనజ రాణిలు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఒకటే రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకోవడం జరుగుతుంది. అలాగే ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం గా పిలిచేవారు అని పేర్కొన్నారు. ప్రాంతాల్లో ఈ ఆచరణ మహిళలకు గౌరవం గుర్తింపు నిస్తుందని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ సామాజిక హక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుకోవడం జరుగుతుంది. అలాగే అంతర్జాతీయ మహిళా



దినోత్సవం రోజు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, రజియా, రాజమణి, సంధ్య, సుల్తానా, సృజన, అనిత, రమ, శారద తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి పుస్తెమట్టెలు అందించిన పెద్దపల్లి లయన్స్ క్లబ్

- రూ.50 వేల విలువ చేసే పుస్తె మట్టెలు, చీరలు అందచేత

**రామగిరి మార్చి 05 నవభూమి:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతీ కట్టెకొల సాన్వి (రవళి) వివాహం గురువారం జరుగుతుండగా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో బుధవారం రూ 50 వేలు విలువ చేసే రాత్రి పుస్తె మట్టెలు, పెళ్లి బట్టలు, వంట పాత్రలు అందచేశారు. రత్నపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు రవళి పరిస్థితి ని వివరించి పెళ్ళికి సహాయం చేయాల్సిందిగా పెద్దపల్లి లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకువచ్చారు. పేదింటి అమ్మాయి తల్లి కూలీ పనిచేస్తూ చదివించి పెళ్లి చేయాలనీ ఇబ్బందులు పడుతూ సమాజం లోని దాతల సహాయం కోరడంతో లయన్స్ క్లబ్ పెద్దపల్లి వారు తమ ఉదారతను చాటుకొని ముందుకు వచ్చారు. ఈ విషయంలో వెంటనే స్పందించిన పెద్దపల్లి లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో రూ.50 వేలు సేకరించి పుస్తె మట్టలు, కనకదుర్గ షాపింగ్ వారి సహకారంతో పెళ్లి బట్టలు, వంటపాత్రలను అందచేశారు. లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఇప్పటివరకు అనేకమంది నిరుపేదల పెళ్లిళ్లకు సహాయం చేసింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేష్,



సెక్రటరీ లయన్ బోడకుంట రామ్ కిషన్, రత్నపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, లయన్ కావేటి రాజగోపాల్, లయన్ నల్ల రాజేందర్, లయన్ జక్కుల సాయిలు, సెంటినరీ కాలనీ క్లబ్ ప్రెసిడెంట్ ముల్మూరి శ్రీనివాస్, పూజారి సౌమిత్రి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, కొప్పుల రవీందర్ రావు, పానగంటి వీరేశం,సందవేన కుమార్, మేకల మారుతీ, అసం తిరుపతి, జక్కుల ఆశాలు, ధర్మల సంజీవ్ కుమార్, కొండు వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రైస్తవుల ఉపవాస దీక్షలు ప్రారంభం

**ఆళ్లపల్లి మార్చి 5 నవభూమి:** గుడ్ ఫ్రైడే వరకు 40 రోజుల శ్రమల దినాలు కఠినమైనది. విచారణ గురువు ఫాదర్ యాకోబు, పాస్టర్ ఏసుపాదం మండల పరిధిలోని, ఆర్సిఎం, సిఎస్ఐ చర్చిలలోని బుధవారం బస్వ, శ్రమల, పవిత్ర విభూది బుధవారం గడియలను ఘనంగా ప్రారంభించడం జరిగిందని, పునీతులు పౌల్ పేతురు ఆర్సియం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు, సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ గుజ్జర్లపూడి జయమణి ఏసుపాదంలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నేడు క్రైస్తవులకు తపస్సు కాలం, ఉపవాస దీక్షలు విభూది బుధవారం ప్రారంభమై, ఏప్రిల్ 18 వరకు 40 రోజుల లెంట్ డేస్ ఆచరణ విశిష్టత గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగ వరకు, ఈ లోక వ్యామోహాలను త్యజించి, హృదయాలను మనసులను దేవునికి అర్పించుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా 40 రోజుల కఠిన ఉపవాస దీక్షలు, పుణ్యకార్యాలు, దానధర్మాలు, పాప పరిహారం చేసుకుని, దేవుని నుండి క్షమాపణ పొందుకోవడానికి 40 రోజుల ఉపవాస కాలాన్ని దేవునికి దగ్గరగాను గడపాలని సూచించారు. ఏసుక్రీస్తు చీకటి శక్తులను, మానవ శక్తులను సైతం ప్రార్థన శక్తితో ఎదురు కొన్నారని, ప్రతి క్రైస్తవుడు తనలో ఉన్న అహంభావాన్ని స్వార్థాన్ని గర్వాన్ని అసూయ, పగ, ద్వేషం వదిలి సౌమ్యులుగా



సేవకులుగా సహాయపరులుగా తోటి మానవులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించినట్లు కరుణామయుని క్రీస్తు ప్రభువు బోధనలు సర్వమానవాళికి శిరోధార్యంగా దోహత పడుతుందని, ప్రభువు అనుభవించిన శ్రమలను గుర్తించుకొని, భక్తి భావంతో మెలగడానికి తపస్సు కాలం సంపూర్ణ పరివర్తనకు నిదర్శనంగా మిగిలిందన్నారు. లోక రక్షకుడు ఏసుక్రీస్తు ప్రతి మానవుడికి రక్షణ కవచంగా నిలిచి, మానవులందరి పాప బారాన్ని శిలువ ద్వారా తన మీద వేసుకొని, గొప్ప రక్షణ కవచంగా నిలిచారన్నారు. గుడ్ ఫ్రైడే రోజున శిలువపై మరణించి, మూడో రోజున సజీవుడిగా లేచిన ఈస్టర్ పర్వదినము రోజున మృత్యుంజయుడు క్రీస్తు ప్రభువు సాతాను, సిలువ, మరణంపై గెలిచి స్వేచ్ఛను ప్రసాదించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ శాంతల్, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, ఉపదేశులు నాగేశ్వరరావు, అంతోని, రాములు, ఇవాంజెలిస్ట్ మల్లిపెద్ది ప్రభాకర్, సంఘ నాయకులు నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, సెక్రెటరీ కన్నయ్య, ట్రెజరర్ నిట్ట వెంకన్న, జోసెఫ్, చిరంజీవి, కరకపల్లి చంటి సుధాకర్, దాసు, బాబు, సునీత, మమత, పరమ సులోచన, సుగుణ, మంగ, లలిత, జయమ్మ, యేసుమని, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు





**రామగిరి మార్చి 05 నవభూమి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు బుధవారం నాడు జి.యం. కార్యాలయ ప్రాంగణంలో ఆటల పోటీలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులందరూ ఈ పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల విజేతలకు ఈ నెల 8 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని నిర్వాహకులు తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, నిర్వాహకులు నాగరాజు, సదయ్య, పాల్గొన్నారు

# విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మరణించిన సమగ్ర శిశు ఉద్యోగులకు ఆర్థిక సహాయం



**చేగుంట మార్చి 05 నవభూమి:** మెదక్ జిల్లా చెగుంట మండలం లోని మక్కరాజిపేట్ కాంప్లెక్స్‌లో గా విధులు నిర్వర్తిస్తున్న రమేష్ నాయక్ శ్రీనివాస్ లు కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం లో కన్ను మూశారు. ఇద్దరి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ ప్రాంతం లోని వివిధ మండలాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు అందరూ ముందుకు వచ్చి 2,00,000/- (రెండు లక్షల రూపాయలు సేకరించారు). ఈ సేకరించిన ఆర్థిక సహాయన్ని రమేష్ శ్రీనివాస్ పిల్లల పేర్ల మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. దానికి సంబంధించిన పత్రాలను ఈ రోజు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, మెదక్ సిద్దిపేట జిల్లా నాయకులు సంపత్, రాజు, సంతోష్ రెడ్డి, వెంకటేశం,రమేష్, యాదగిరి,లచ్చిరం నాయక్, ఎల్లం, కనకయ్య లు పాల్గొన్నారు

# ములకలపల్లిలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**ములకలపల్లి మార్చి 5 నవభూమి:** ములకలపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు. పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు నడుము పరీక్ష నిర్వహించడం జరిగింది. మండల వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి విద్యార్థులు అన్ని గ్రూపులకు కలిసి 218 మంది గాను 208 మంది హాజరయ్యారని, గురువారం నేడు రెండవ సంవత్సర విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరుగుతోందని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.

# బాధిత కుటుంబానికి బియ్యం నూనె పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 5 (నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో రెడ్డబోయిన ఎల్లయ్య కుమారుడు రెడ్డబోయిన వెంకటేష్ (22)మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన, ఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లిలేతకుల రంగా రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి,పెరటి యాదవ రెడ్డి, పి ఏ సి ఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు గుడెల్లి వెంకటయ్య, కోలా యాకయ్య, బోయిని కొమురయ్య, బోయిని పెద్దులు, గబ్బేట ప్రవీణ్, బోయిని అనిల్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దండి భాస్కర్ జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు



**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 5:** ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల వరంగల్ క్రాస్ రోడ్డులో కామ్రేడ్ దండి భాస్కర్ జ్ఞాపకార్థంగా.. అక్కడి మదీన టెంట్ హౌస్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ కూల్ క్యాన్లతో చలివేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన దండి భాస్కర్ చిత్రపటానికి సిపిఐ శ్రేణులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వేసవికాలం సమీపిస్తున్నందున స్వచ్ఛంద సంస్థలతోపాటు సమాజ స్పృహ కలిగిన ప్రతి ఒక్కరూ చలివేంద్రాల ఏర్పాటుకు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన సిపిఐ నాయకుడు, మదీన టెంట్ హౌస్ యజమాని షేక్ జానీ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, నాయకులు దండి రంగారావు, వెన్నం భాస్కర్, వెంపటి రాము, రజబెల్లి, లగిశెట్టి రమేష్, బూరెల రాము, ఇమ్మటి వినయ్, వంశీ, పేరాల ఆనంద్, వడ్లకుండ వీరబాబు, శేఖర్, ఏఐవైఎఫ్ యువజన సంఘం సభ్యులు పానమాకుల కృపాకర్, చింతల ఉదయ్, శ్రీరంగం సాయి, షేక్ సోహెల్, వెన్నం విషిధర్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల అధిక దిగుబడులకు విత్తనాలే కీలకం

**గార్ల, నవభూమి, మార్చి 5:** వరి పంట అధిక దిగుబడులు సాధించడానికి రైతులు మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవడం తో పాటు యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాఖ మహబూబాబాద్ జిల్లా సహాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాస్ రైతులకు సూచించారు

# రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదో వర్ధంతి సభను విజయవంతం చేయండి



**గుండాల మార్చి 5 నవభూమి:** ప్రతిఘటన పోరాట రథసారధి సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శిగా కేంద్ర కమిటీ సభ్యులుగా కొనసాగి అమృతం పొందిన రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదో వర్ధంతి సభను ఈ నెల 11వ తేదీన ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ముక్తి సత్యం కోరం సీతారాములు తెలిపారు. బుధవారం గుండాల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రవన్న సారథ్యంలో విప్లవజ బలోపేతంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించాలని రెవెన్యూ అమృతం పొంది 9 సంవత్సరాలు అయిందని, రవన్న వర్ధంతి సభలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీసం కృష్ణ, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, అశోక్, ఈసం మంగయ్య, బానోతు లాలు తదితరులు పాల్గొన్నారు

# రాజుల దేవరపాడులో ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్



**ఏర్రుపాలెం,నవభూమి,మార్చి 5 :** మండల పరిధిలోని రాజుల దేవర పాడులో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంజూరైన ఇడ్లకు గురువారం గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాస్ ఎంపీడీవో బి సురేందర్ ల ఆధ్వర్యంలో మార్కింగ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన రాజులదేవర పాడు గ్రామంలో ముగ్గురు లబ్ధిదారుల ఇళ్లకు అధికారులు,మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మార్కింగ్ ఇచ్చినట్లు తెలిపారు.పెరుగు శ్రీలత,పొదిల వెంకట్రావమ్మ, లక్కిరెడ్డి కృష్ణవేణిల ఇళ్లకు మార్కింగ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ ఏఈ ఉమామహేశ్వరరావు,గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి,దుద్దుకూరి తిరుపతిరావు,లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,ఐలూరి చిన్న పుల్లారెడ్డి,తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**భద్రాచలం మార్చి 5 నవభూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ పిలుపు మేరకు మిర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి దామోదర్ రావు కి వినతి పత్రం అందజేశారు. మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో గోదావరి పరివాహక ప్రాంతంలో మిర్చి ఆదారిత రైతాంగం ఎక్కువగా ఉందని ఆరుగాలం కష్టపడి వరదల కారణంగా నష్టపోయి మిరప పంటను దిగుబడి చేస్తే ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదని మిర్చికి క్వింటాకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు